క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

కల్వకుర్తి రూరల్: కల్వకుర్తి విద్యుత్ సబ్ డివిజన్ పరిధిలోని తాండ్ర, కొండారెడ్డిపల్లి, జూపల్లి గ్రామాలకు బుధవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఏఈ శ్రీనివాస్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆయా సబ్‌స్టేషన్ల పరిధిలో ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4:00 గంటల విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

పకడ్బందీగా లబ్ధిదారుల వివరాల నమోదు

తిమ్మాజిపేట: రేషన్‌కార్డులు, రైతుభరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలకు అర్హులైన లబ్ధిదారుల వివరాలను నమోదు చేయాలని ఎంపీడీఓ లక్ష్మీదేవి కోరారు. మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం పలు గ్రామాలకు చెందిన పంచాయతీ కార్యదర్శులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అర్హుల వివరాలను కంప్యూటర్‌లో నమోదు చేయాలన్నారు. రేషన్‌కార్డులపై తహసీల్దార్ రామకృష్ణయ్య, రైతుభరోసాపై ఏఓ కమల్‌కుమార్, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాపై ఏపీఓ సత్యనారాయణ అవగాహన కల్పించారు.

మైక్‌సెట్ వితరణ

పెద్దకొత్తపల్లి: దేవల్‌తిర్మలాపూరలో ప్రాథమిక పాఠశాలకు కుమ్మరి తిరుపతయ్య అతని తండ్రి కుమ్మరి బక్కన్న జ్ఞాపకార్థం మైక్‌సెట్‌ను మంగళవారం వితరణ చేశారు. హెచ్‌ఎం సంధ్య, శ్రీనివాస్, వెంకటేష్, విష్ణు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

కందనూలు: నాగర్‌కర్నూల్ జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్‌ను మంగళవారం డీఈఓ రమేష్‌కుమార్ ఆవిష్కరించారు. పండిత పరిషత్ జిల్లా అధ్యక్షుడు విజయకుమార్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు, నోడల్ అధికారి కురుమయ్య, పాల్గొన్నారు.

వాల్ పోస్టర్ విడుదల

ఉప్పునుంతల: మండలంలోని వెల్టూరులో రథసప్తమి సందర్భంగా ఫిబ్రవరి 4వ తేదీ నుంచి రెండు రోజులపాటు నిర్వహించే వేడుకలకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను మంగళవారం ఆలయ కమిటీ, గ్రామస్తులు విడుదల చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు ఉన్నారు.

నర్సరీల పరిశీలన

తాడూరు: మండల కేంద్రంతో పాటు ఇంద్రకల్, యాదిరెడ్డిపల్లి గ్రామాల్లో నర్సరీలను మంగళవారం ఎంపీడీఓ ఆంజనేయులు ఏపీఓ చంద్ర సిద్ధార్థతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. మొక్కలు ఎండిపోకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

విద్యా వలంటీర్ ఏర్పాటుకు కృషి

పెద్దకొత్తపల్లి: మండలంలోని మరికల్ ప్రాథమికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత ఉండటంతో విద్యా వలంటీర్‌ను ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని మాజీ వార్డు సభ్యుడు కొల్లే ఈశ్వర్ పేర్కొన్నారు. ప్రతి నెల జీతాలు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నానని వలంటీర్‌ను ఏర్పాటు చేసుకోవాలని ప్రధాన ఉపాధ్యాయుడు విద్యాసాగర్‌కు సూచించారు. దీంతో హెచ్‌ఎం హర్షం వ్యక్తం చేశారు.

సభను విజయవంతం చేయాలి

తెలకపల్లి: మాదిగల లక్ష డప్పులు–వేయి గొంతుకల సభను విజయవంతం చేయాలని ఆలేటి స్వామి అన్నారు. మంగళవారం మండలంలోని పెద్దపల్లిలో మాదిగల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి ఫిబ్రవరి 7న నిర్వహించే సభకు అధికసంఖ్యలో హాజరుకావాలని కోరారు. విష్ణు, సాయిబాబు, మహేష్, రామకృష్ణ, జగన్, కురుమయ్య, రాములు, శివరామకృష్ణ, కర్ణాకర్, స్వామి, రాము పాల్గొన్నారు.

పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా సంతోష్

వెల్దండ: మండలంలోని ఈదమ్మబండతండాకు చెందిన సంతోష్‌ను పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా మంగళవారం నియమించారు. ఖమ్మం జిల్లాలో నిర్వహించిన పీడీఎస్‌యూ సభలో ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి నాయకుడిగా ఉన్న సంతోష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆయన పేర్కొన్నారు.

నేడు మహా చండీయాగం

తిమ్మాజిపేట: మండలంలోని అప్పాజిపల్లి సమీపంలోని లక్ష్మీనర్సింహస్వామి సన్నిధిలో బుధవారం మహాచండీ హోమం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ పూజారి శ్రీవేదం జోషి కృష్ణమూర్తి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు.

ఎంపీ మల్లు రవిని కలిసిన నాయకులు

చారకొండ: నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవిని మండల నాయకులు మాజీ జెడ్పీటీసీ వెంకట్ గౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బాల్‌రాం గౌడ్, డీసీసీ కార్యదర్శి మహేందర్‌లు మంగళవారం హైదరాబాద్‌లోని ఎంపీ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. మండల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.

మెరుగైన వైద్యం అందించాలి


అచ్చంపేట ప్రభుత్వ ఆస్పత్రిని పరిశీలిస్తున్న కలెక్టర్ బదావత్ సంతోష్

అచ్చంపేట: ఆస్పత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ బదావత్ సంతోష్‌కుమార్ అన్నారు. మంగళవారం అచ్చంపేట ప్రభుత్వ ఆస్పత్రిని ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్కానింగ్ కోసం స్లాట్‌లు బుక్ చేసుకునే విధానాన్ని సిబ్బందికి కలెక్టర్ వివరించారు. ఇప్పటి వరకు మలేరియా, డెంగీ కేసులు ఎన్ని వచ్చాయని డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. ల్యాబోరేటరీలో రక్తపరీక్షలు నిర్వహిస్తున్న తీరును పరిశీలించి టెక్నీషియన్స్ ఎంత మంది పనిచేస్తున్నారని తెలుసుకున్నారు. ప్రసూతి గది, ఓపీ, ఇన్‌పేషెంట్స్ వార్డులను సందర్శించి రోగులకు అందిస్తున్న వైద్య సేవల గురించి ఆరా తీశారు. వ్యాక్సిన్లు భద్రపర్చిన గదిని తనిఖీ చేశారు. డయాలసిస్ విభాగాన్ని పరిశీలించి సిబ్బందితో వివరాలు అడిగి తెలుసుకున్నారు. బ్లడ్ కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. రోగులతో మాట్లాడి వైద్యుల, సిబ్బంది పనితీరు గురించి ఆరా తీశారు.

రోడ్డు సేఫ్టీ కరపత్రం విడుదల

నాగర్‌కర్నూల్: రోడ్డు భద్రత వారోత్సవాలలో భాగంగా రోడ్డు సేఫ్టీ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ బాదావత్ సంతోష్ కరపత్రం విడుదల చేశారు. డీటీఓ ఎర్రిస్వామి బాలు నాయక్, ఎద్దుల వెంకటేష్, సేఫ్టీ జనరల్ సెక్రెటరీ నరసింహారెడ్డి, గంధం ప్రసాద్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీ, ఆశ్రమ పాఠశాలల తనిఖీ

బల్మూర్: మండలంలోని చెంచుగూడెం అంగన్‌వాడీ కేంద్రంతో పాటు గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను కలెక్టర్ బదావత్ సంతోష్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అంగన్‌వాడీ కేంద్రంలోని చిన్నారులకు అందిస్తున్న పోషకాహారం పాలు, గుడ్లు పరిశీలించారు. అనంతరం ఆశ్రమ పాఠశాలను సందర్శించి నూతన మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలన్నారు. ఆశ్రమ పాఠశాల విద్యార్థులు కలెక్టర్‌కు సమస్యలు విన్నవించారు. డీడబ్ల్యూఓ రాజేశ్వరి, సీడీపీఓ దమయంతి, తహసీల్దార్ శ్రీకాంత్, ఎంపీడీఓ రాఘవులు ఉన్నారు.

భౌతిక దాడులు సరికాదు


అచ్చంపేటలో బంద్ పాటించి మాట్లాడుతున్న నాయకులు

అచ్చంపేట రూరల్: అచ్చంపేట వ్యవసాయ మార్కెట్‌లో మార్కెట్ సెక్రటరీ నర్సింహులుపై దాడి సరైంది కాదని టీఎన్‌జీఓ జిల్లా అధ్యక్షుడు వెంకటేష్ అన్నారు. మంగళవారం పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి నర్సింహులును ఆయన పరామర్శించారు. కార్యాలయం ఎదుట నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమం చేపట్టారు. మద్దతుధర రాకపోతే నిరసన, ఆందోళన కార్యక్రమాలు చేసుకోవాలే తప్పా...భౌతిక దాడులు చేయడం సరికాదన్నారు. అలాగే అచ్చంపేట డీఎస్పీ శ్రీనివాసులు, ఎస్ఐలు రమేష్, వెంకట్‌రెడ్డిని కలిసి సమస్యను వివరించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు లక్ష్మణ్, లింగయ్య, రాములు, శ్రీను, ఆంజనేయులు, భాస్కర్, అమృత తదితరులు పాల్గొన్నారు.

దాడులకు నిరసనగా బంద్

అచ్చంపేట వ్యవసాయ మార్కెట్‌లో మార్కెట్ కార్యదర్శిపై, చైర్‌పర్సన్ భర్తపై దాడి చేసిన నిందితులను వెంటనే అరెస్టు చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు సోట కాశీం డిమాండ్ చేశారు. మంగళవారం ఎమ్మార్పీఎస్ విద్యార్థి, మాలమహానాడు, బీసీ సంఘాల ఆధ్వర్యంలో అచ్చంపేట బంద్ నిర్వహించారు. అనంతరం అంబేడ్కర్ చౌరస్తాలో నల్లజెండాలతో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఘటనపై సమగ్ర విచారణ చేసి బాధ్యులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు వెంకటేష్, రాజేష్, సంతోష్, మహేష్, సిద్దు, రాజమౌళి, శ్రీశైలం, శంకర్, రాజు, కుమార్, అనీల్, బాలయ్య పాల్గొన్నారు.

విద్యతోనే సమాజంలో గౌరవం


మాట్లాడుతున్న న్యాయమూర్తి శ్రీదేవి

కల్వకుర్తి రూరల్: విద్యతోనే సమాజంలో గౌరవం దక్కుతుందని న్యాయమూర్తులు శ్రీదేవి, కావ్యలు అన్నారు. మంగళవారం పట్టణంలోని సత్యసాయి మందిరంలో సేవ్ ఎన్విరాన్మెంట్, పబ్లిక్ స్కూల్స్, యూత్ ఫర్ సేవ, జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు ప్రేరణ సదస్సు నిర్వహించారు. మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులు 400 మంది హాజరయ్యారు. ఈ సదస్సులో రాబోయే వార్షిక పరీక్షలపై విద్యార్థుల సందేహాలను తీర్చడంతోపాటు, మంచి మార్కులు సాధించడానికి అవసరమైన పద్ధతులు, క్రమశిక్షణ, సమయ నిర్వహణ వంటి అంశాలను వివరించారు. ఈ సందర్భంగా జడ్జిలు శ్రీదేవి, కావ్యలు మాట్లాడారు. ఏకాగ్రతతో చదివితే మంచి మార్కులు సాధించవచ్చన్నారు. వందేమాతరం ఫౌండేషన్ సభ్యుడు రవీందర్, యూత్ ఫర్ సేవ సభ్యులు అనిల్ భగత్, సునీల్, సత్య సాయి మందిర్ నిర్వాహకులు గుబ్బ ఈశ్వరయ్య, వివిధ పాఠశాలలకు చెందిన ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆర్టీసీకి అండగా ప్రజా ప్రభుత్వం


అభివాదం చేస్తున్న బాలాజీ సింగ్

కల్వకుర్తి టౌన్: ఆర్టీసీ ఉద్యోగులకు అండగా ప్రజా ప్రభుత్వం ఉందని మహబూబ్‌నగర్ డివిజన్ బీసీ ఉద్యోగ సంఘం గౌరవ అధ్యక్షుడు, పీసీబీ మెంబర్ బాలాజీ సింగ్ అన్నారు. మంగళవారం పట్టణంలోని యూటీఎఫ్ భవనంలో నిర్వహించిన ఆర్టీసీ బీసీ ఉద్యోగుల సంఘం సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు తిరుపతయ్యతో కలిసి ఆయన పాల్గొని మాట్లాడారు. తెలంగాణ ఉద్యమంలో ఆర్టీసీ కార్మికులు కీలకపాత్ర పోషించారన్నారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. సంఘం డిపో గౌరవ అధ్యక్షుడిగా సంజీవ్ యాదవ్, నూతన అధ్యక్షుడిగా కుర్మయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్లుగా హుస్సేన్, శేషమ్మ, శ్రీనివాసులు, ఉపాధ్యక్షుడిగా మల్లయ్య, స్వరూప లక్ష్మీ, రీజినల్ సెక్రెటరీగా నారాయణ, జాయింట్ సెక్రెటరీగా శోభాబాయి, ట్రెజరర్‌గా తిరుపతయ్యలను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో డిపో బీసీ ఉద్యోగులు, నాయకులు పాల్గొన్నారు.

సాధారణ బదిలీలు వారికి వర్తించవా?


మాట్లాడుతున్న కేశవులు

కల్వకుర్తి టౌన్/కల్వకుర్తి రూరల్: విద్యుత్ సంస్థలో జరిగే సాధారణ బదిలీలు అందరికి వర్తిస్తున్నాయని, కల్వకుర్తి సబ్ డివిజన్‌లో మాత్రం కొందరికి వర్తించటం లేదని విద్యుత్ ఎంప్లాయిస్ 327 సంఘం కోశాధికారి కేశవులు ఆరోపించారు. మంగళవారం పట్టణంలోని ఆ సంఘం కార్యాలయంలో ఉద్యోగులతో కలిసి విలేకరులతో మాట్లాడారు. సబ్ డివిజన్‌లోని కార్యాలయంలో పదేళ్లుగా ఇద్దరు ఉద్యోగులు ఇక్కడే పనిచేస్తూ, పనిచేసే వారిపై వారి అజమాయిషీ చూపిస్తూ విధులకు రాకుండా జీతాలు తీసుకుంటున్నారన్నారు. సాధారణ బదిలీలలో ఎన్నిసార్లు ట్రాన్స్‌ఫర్ చేసినా పైరవీలతో ఇక్కడే ఉద్యోగం చేయటమే గాక, ఇదేంటని అధికారులు ప్రశ్నిస్తే వారిపై దాడులకు దిగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వారిపై విజిలెన్స్ కమిటీ విచారణ నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు. సమావేశంలో యూనియన్ నాయకులు యాకుబ్ బాబా, జహంగీర్, శివలు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం



వెల్దండ: మండల కేంద్రానికి చెందిన యువకులు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ మంగళవారం బాధితులు వెంకటయ్య, మహేష్, యాదగిరిలను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారికి ఆర్థికసాయం అందజేశారు. అదే విధంగా ఉప్పబోర్లుతండాలో పుణ్యానాయక్‌ను పరామర్శించారు. కార్యక్రమంలో సింగిల్‌విండో డైరెక్టర్ శేఖర్, మాజీ వైస్ ఎంపీపీ వెంకటయ్యగౌడు, ఆనంద్, చల్లా మధుసూదన్‌రెడ్డి, యూత్ అధ్యక్షుడు యాదగిరి, సైదులు, నరసింహ, యాదగిరి, శివ ఉన్నారు.

నేటి నుంచి ఈదమ్మ విగ్రహ పునఃప్రతిష్ఠాపనోత్సవాలు

కొల్లాపూర్: పట్టణం సమీపంలోని ఈదమ్మ దేవత విగ్రహ పునఃప్రతిష్ఠ మహోత్సవాలు బుధవారం నుంచి ప్రారంభం కానున్నాయి. మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి స్వంత డబ్బులతో ఆలయాన్ని పునర్నిర్మించారు. 29 వతేదీన ఉదయం 8 గంటలకు గణపతి పూజతో ఉత్సవాలు ప్రారంభమవుతాయని, సాయంత్రం 5 గంటలకు అభిషేకాలు నిర్వహిస్తునట్లు ఉత్సవ కమిటీ నాయకులు తెలిపారు. 30 వతేదీ దేవతామూర్తి నూతన ఈదమ్మ విగ్రహ ఊరేగింపు, 31 వతేదీ ప్రతిష్ఠాపన ఉంటుందని వివరించారు. ఉత్సవాలకు రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, సురభి రాజవంశ వారసులు ఆదిత్య లక్ష్మారావు, బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఎల్లేని సుధాకర్‌రావులు హాజరుకానున్నారు.

దాడుల పేరుతో మోసం చేయొద్దు



అమ్రాబాద్: దాడుల సాకుతో రైతులను మోసం చేయొద్దని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగిశెట్టి నాగరాజు అన్నారు. మంగళవారం అమ్రాబాద్ అంబేడ్కర్ చౌరస్తాలో రైతులకు మద్దతుగా నినాదాలు చేసి మాట్లాడారు. అచ్చంపేట వ్యవసాయ మార్కెట్‌లో పాలక వర్గం చైర్మన్, అధికారుల పై దాడి జరగటం బాధకరమేనన్నారు. ఇదే సాకుతో గిట్టుబాటు ధర కల్పించడంలో నిర్లక్ష్యం వహిస్తూ చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు గోలా రాజు, చంద్రయ్యగౌడ్, శంకర్, శ్రీనివాసులు, చంద్రయ్య, సత్యనారాయణగౌడ్ తదితరులు ఉన్నారు.

వర్గీకరణతోనే మాదిగలకు న్యాయం



వెల్దండ: ఎస్సీ వర్గీకరణతో మాదిగలకు న్యాయం చేకూరుతుందని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు మబ్బు సాయన్న మాదిగ, వీరస్వామిమాదిగలు పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఏవీఆర్ గార్డెన్‌లో ఎమ్మార్పీస్ యాదిగ సంఘాల ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫిబ్రవరి7న హైదరాబాదులో నిర్వహించే సమావేశానికి మాదిగలు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కాటిక రామస్వామి, నాగేష్, పోలేరాజు, ప్రభాకర్, యాదగిరి, రామస్వామి, శేఖర్ అంజయ్య, పుల్లయ్య, అంజయ్య, శివ, రామరాజు, శ్రీను, భాస్కర్, వెంకటయ్య, శేఖర్, శ్రీను, బాలజంగయ్య, పెద్దయ్య, శ్రీను, తదితరులు ఉన్నారు.

కళాకారులకు పురస్కారాలు



అమ్రాబాద్: ప్రొఫెసర్, ఉద్యమనేత కేశవరావు జయంతి సందర్భంగా అందిస్తున్న పురస్కారాలలో భాగంగా అమ్రాబాద్ మండలం మాదవానిపల్లి గ్రామానికి చెందిన గాజుల లక్ష్మీనారాయణ, ఒంగురోనిపల్లి గ్రామానికి చెందిన జక్కగోపాల్‌కు ఈ పురస్కారాలు అందించారు. హైదరాబాద్‌లోని నారాయణగూడ్ భారత్ కళాశాలలో నిర్వహించిన కేశవరావు జాదవ్ జయంతి కార్యక్రమంలో కళాకారులు పరస్కారాలు అందుకున్నారు.

కార్మికులను స్వగ్రామాలకు పంపిన అధికారులు

కొల్లాపూర్: మండలంలోని మల్లేశ్వరం సమీపంలో కృష్ణానది తీరం వెంట చేపలవేట కోసం తీసుకొచ్చిన కార్మికులను వారి స్వగ్రామాలకు పంపించారు. చేపల వ్యాపారులు బలవంతంగా తమను పనులకు తీసుకొచ్చారని కార్మికులు సోమవారం రెవెన్యూ అధికారులను ఆశ్రయించిన సంగతి తెలిసిందే. మంగళవారం వారిని ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీఓ భన్సీలాల్, లేబర్ ఆఫీసర్ విజయ్‌రాజు కార్మికులతో మాట్లాడారు. కార్మికులను బలవంతంగా పని చేయిస్తే చేపల వ్యాపారులపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం కార్మికులను వారి గ్రామాలకు పంపించేందుకు చర్యలు తీసుకున్నారు.

ఆధ్యాత్మిక చింతనతో ప్రశాంతత

నాగర్‌కర్నూల్: ఆధ్యాత్మిక చింతనతో ప్రశాంతత కలుగుతుందని హైదరాబాద్ జామె నిజామియా ఆలిం డాక్టర్ మహమ్మద్ ఖాజామొహియుద్దీన్ నక్ష్ బంది అన్నారు. నాగర్ కర్నూల్ జామా మసీద్ ఆపద్ధర్మ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం రాత్రి షబ్ ఏ బరాత్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడారు. మహ్మద్ ప్రవక్త చూపిన మార్గం అనుసరణీయమన్నారు. మహమ్మద్ ఇబ్రహీం, ఇమామ్ అబ్దుల్ హక్, యాకూబ్ బావాజీర్, జైనుల్ అబిదీన్, మహమ్మద్ ఖాదర్, మహమ్మద్ ఖాజు బాబా, నయుమ్ తదితరులు పాల్గొన్నారు.

శివస్వాములకు అన్నదానం



కందనూలు: జిల్లా కేంద్రంలోని తపాలా కార్యాలయం ఎదుట ఉన్న శివాలయంలో మండల దీక్ష స్వీకరించిన శివస్వాములకు మంగళవారం ఆకారపు వంశీయులు అన్నదానం చేశారు. మహాశివరాత్రి వరకు శివస్వాములకు ప్రతిరోజు మధ్యాహ్నం అన్నదానం చేస్తామని నిర్వాహకులు తెలిపారు. ఆకారపు శంకరయ్య, ఆకారపు శ్రీనాథ్, ఓంకార్, రమణ పాల్గొన్నారు.

బస్సు, బైక్ ఢీ: ఒకరికి తీవ్ర గాయాలు

నాగర్‌కర్నూల్ క్రైం: బస్సు, బైక్ ఢీకొని ఒకరికి తీవ్ర గాయాలైన ఘటన మంగళవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన ఈశ్వర్ సింగ్ జిల్లా కేంద్రంలోని ఓ ఎలక్ట్రికల్ షాపులో పనిచేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ద్విచక్రవాహనంపై వెళ్తుండగా పోలీస్‌స్టేషన్ సమీపంలో మసీద్ వద్ద ఆర్టీసీ బస్సును ఓవర్‌టేక్ చేయబోయి బస్సును ఢీకొన్నాడు. చికిత్స నిమిత్తం జనరల్ ఆస్పత్రికి తరలించగా పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ రెఫర్ చేశారు.

యూపీఎస్‌కు వ్యతిరేకంగా నిరసన


అచ్చంపేటలో నిరసన తెలుపుతున్న ఉపాధ్యాయులు

వెల్దండ: కేంద్ర ప్రభుత్వం ఏప్రిల్1 నుంచి యూపీఎస్ పెన్షన్ పథకాన్ని అమలు చేయనుండటంతో మంగళవారం కొట్రలో మధ్నాహ్నం భోజన విరామ సమయంలో ఉపాధ్యాయులు నిరసన తెలిపారు. సీపీఎస్ ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షుడు రాములు, హెచ్‌ఎం లక్ష్మణ్, కోశాధికారి స్వామి, కార్యదర్శి రవీందర్, దేవేందర్, హరిప్రసాద్, ప్రసన్న, సమత తదితరులు ఉన్నారు.

చారకొండ: మండల కేంద్రంలో యూపీఎస్‌కు వ్యతిరేకంగా ఉపాధ్యాయులు నిరసన తెలిపారు. సీపీఎస్ ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మీనర్సింహ, జీహెచ్‌ఎం భగవాన్‌రెడ్డి, ఉపాధ్యాయులు కమాలాకర్ రావు, జంగు నాయక్, సత్యనారాయణ, అంజనేయులు, నిర్మల, భూపాల్ రెడ్డి, బాలాజీ, గీతా, ఉమాదేవి, విద్యావతి, స్వప్న, రాజ్యలక్ష్మి, తదితరులు ఉన్నారు.

యూపీఎస్ నోటిఫికేషన్ ప్రతుల దహనం

అచ్చంపేట రూరల్: ఉద్యోగ, ఉపాధ్యాయులకు యూపీఎస్ నోటిఫికేషన్ నష్టం చేకూర్చనుందని, ఆ ప్రతులను మంగళవారం పట్టణంలోని అంబేడ్కర్ చౌరస్తాలో టీఎస్ సీపీఎస్‌ఈయూ ఆధ్వర్యంలో ఉద్యోగ, ఉపాధ్యాయులు దహనం చేశారు. ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు గోపాల్‌నాయక్, భాస్కర్, ప్రవీణ్, లక్ష్మణ్, రాజు, సురేష్, జానకమ్మ, రేణుక, శాంతి, మాధవి, కవిత పాల్గొన్నారు.

మన్ననూర్: కేంద్ర ప్రభుత్వం అమలు చేయనున్న యునైటెడ్ పెన్షన్ స్కీమ్‌కు (యూపీఎస్) వ్యతిరేకంగా జీఓ ప్రతులను మంగళవారం ఐటీఐ కళాశాల ఎదుట జీఓ ప్రతులను అధ్యాపకులు దహనం చేసి నిరసన తెలిపారు. మంగళవారం కళాశాల అధ్యాపకులు, సిబ్బందితో కలిసి సీపీఎస్ ఉద్యోగుల సంఘం జిల్లా కార్యదర్శి లాలమోని శంకరయ్య మాట్లాడారు. సీపీఎస్ రద్దు చేస్తూ ఓపీఎస్ అమలు చేయాలని 20 ఏళ్లుగా ప్రభుత్వాలతో పోరాటం చేస్తున్నామన్నారు. యూపీఎస్ ద్వారా ఉద్యోగులకు మరింత నష్టం జరిగే ప్రమాదం ఉందన్నారు. కార్యక్రమంలో ఐటీఐ సిబ్బంది ఖయ్యూమ్, ఏటీఓ ఉమర్ ఫరూక్, పాల్గొన్నారు.

అసత్య ప్రచారాలు మానుకోవాలి

చారకొండ: కల్వకుర్తిలో విద్యుత్ సంస్థ యూనియన్‌లో 327 యూనియన్ ఎంప్లాయీస్ నాయకులపై 1104 యూనియన్ ఎంప్లాయీస్ నాయకులు దాడి చేశారని అబద్ధాలు ప్రచారం చేయడం సరైంది కాదని 1104 కల్వకుర్తి సబ్ డివిజన్ కోశాధికారి బాలు నాయక్ అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం యూనియన్ ఉద్యోగులతో సమావేశం ఏర్పాటు చేసి ఆయన మాట్లాడారు. అసత్య ప్రచారాలు మానుకోకపోతే తగిన బద్ధి చెప్తామని హెచ్చరించారు. ఆరిఫ్, కస్నా నాయక్, అయుబ్ ఖాన్, వెంకటేష్, శ్రీశైలం తదితరులు ఉన్నారు.

రిటైర్మెంట్ వయస్సు పెంపు ఆలోచన సరికాదు

కల్వకుర్తి రూరల్: రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల పదవీ విరమణ వయస్సును పెంచేందుకు ఆలోచించడం సరికాదని మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బీజేపీ నాయకుడు గందోజు గంగాధర్ అన్నారు. మంగళవారం పట్టణంలో ఆయన విలేకరులతో మాట్లాడారు గత ప్రభుత్వం 58 సంవత్సరాలు ఉన్న విరమణ వయసును 61 పెంచడంతో ఎంతోమంది నిరుద్యోగులు ఇబ్బందులు పడుతున్నారని గుర్తు చేశారు. పదవి విరమణ వయసు పెంచితే నిరుద్యోగులకు అన్యాయం జరుగుతుందన్నారు.

విద్యార్థులకు అర్థమయ్యే విధంగా బోధించాలి

వెల్దండ: విద్యార్థులకు అర్థమయ్యే విధంగా బోధించాలని ఇన్‌చార్జ్ ఎంఈఓ చంద్రుడు పేర్కొన్నారు. మంగళవారం కొట్ర ఉన్నత పాఠశాలల్లో కాంప్లెక్స్ సమావేశం నిర్వహించారు. ఈ సదర్భంగా చంద్రుడు మాట్లాడుతూ కొత్తగా ఇచ్చిన ఎఫ్‌ఎల్‌ఎన్‌కు సంబంధించిన యాప్‌లో అంశాలను బోధించాలన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం ప్రేమకుమారి, కాంప్లెక్స్ కార్యదర్శి లక్ష్మణ్, రిసోర్స్ పర్సన్ శోభన్ బాబు, సీఆర్‌పీలు ఆంజనేయులు, అంజ్యానాయక్, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు ఉన్నారు.



భర్తపై భార్య ఫిర్యాదు: కేసు నమోదు

బల్మూర్: భార్యపై దాడి చేసిన భర్తపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రమాదేవి తెలిపారు. మండలంలోని పోలిశెట్టిపల్లి గ్రామానికి చెందిన వస్కుల రేణుక, రమేష్‌లకు 20 ఏళ్ల కిందట వివాహం అయ్యింది. కొన్ని రోజుల నుంచి మద్యం తాగేందుకు డబ్బుల కోసం భార్యను వేధిస్తున్నాడు. ఈ నెల 26న హీటర్ వైరుతో తీవ్రగంగా కొట్టి గాయపర్చాడు. బాధితురాలు రేణుక ఫిర్యాదు మేరకు భర్త రమేష్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

సారా పట్టివేత



అచ్చంపేట రూరల్: నిషేధిత సారాను అక్రమంగా బైక్‌పై తరలిస్తుండగా మంగళవారం ఎక్సైజ్ పోలీసులు పట్టుకున్నారు. ఎక్సైజ్‌శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించగా అచ్చంపేట మండలం పల్కపల్లి శివారులో మునావత్ రతన్‌సింగ్ అనే వ్యక్తి బైక్‌పై 12 లీటర్ల సారాను తరలిస్తుండగా డీటీఎఫ్ వనపర్తి, అచ్చంపేట ఎక్సైజ్ పోలీసులు పట్టుకొని స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిపై కేసు నమోదు చేశామని ఎక్సైజ్ సీఐ కృష్ణయ్య తెలిపారు. దాడుల్లో ఎస్ఐలు సతీష్‌కుమార్, విశ్వనాథ్, కార్తీక్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

తండ్రిపై కుమారుడి దాడి: కేసు నమోదు

నాగర్‌కర్నూల్ క్రైం: తండ్రిపై కుమారుడు దాడి చేసిన ఘటన మంగళవారం చోటుచేసుకుంది. ఎస్ఐ గోవర్ధన్ తెలిపిన వివరాల ప్రకారం జిల్లా కేంద్రంలోని అరబ్‌కాలనీకి చెందిన రాసత్‌బిన్ నాజర్‌ను అతని కుమారుడు మహ్మద్ అకారణంగా దాడి చేసి గాయపర్చాడు. దీంతో బాధితుడు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో కుమారుడిపై కేసు నమోదుచేసిట్లు దర్యాప్తు చేస్తునట్లు తెలిపారు.

మంత్రి బండి సంజయ్ క్షమాపణ చెప్పాలి

నాగర్‌కర్నూల్‌రూరల్: కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ క్షమాపణ చెప్పాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మారేడు శివశంకర్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆ సంఘం జిల్లా కార్యాలయంలో నిర్వహించిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి చిన్నపాగ శ్రీనివాసులు, బాలపీరు ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

బండి సంజయ్ దిష్టిబొమ్మ దహనం

అమ్రాబాద్: కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ప్రజా యుద్ధనౌక గద్దర్‌పై చేసిన వ్యాఖ్యలకు నిరసనగా మండల కేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తాలో వివిధ సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం దిష్టిబొమ్మను దహనం చేశారు. యురేనియం తవ్వకాల వ్యతిరేక జేఏసీ కన్వీనర్ నాసరయ్య, బాలకిష్టయ్య, మోహన్, జమీల్, అరుణ్ కుమార్, అనీల్ తదితరులు ఉన్నారు.

అంబేడ్కర్ ఎదుట నిరసన

కల్వకుర్తి రూరల్: బండి సంజయ్ గద్దర్‌పై చేసిన వ్యాఖ్యలపై గద్దర్ విగ్రహ నిర్మాణ కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని అంబేడ్కర్ విగ్రహం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. శేఖర్, బుజ్జయ్య, రజిత, గోపాల్, పాండు గౌడ్, రవి పాల్గొన్నారు.

మన్ననూర్: మన్ననూర్‌లోని గద్దర్ విగ్రహం వద్ద స్థానిక విలేకరులతో అమ్రాబాద్ మండలం అంబేడ్కర్ సంఘం అధ్యక్షుడు దూమర్ల ఎల్లస్వామి మాట్లాడారు. తొలి, మలి దశ తెలంగాణ ఉద్యమంతో కీలకపాత పోషించిన గద్దర్‌పై కేంద్ర మంత్రి బండి సంజయ్ చేసిన అనుచిత వ్యాఖ్యలు ఆయన ఖండించారు. కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి మద్దెల దివాకర్, పర్వతాలు, జగదీశ్వర్, బాలకిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.